ప్రజాశక్తి
మంగళవారం 8 నవంబర్ 2022 8 పేజీలు

గుంటూరు పల్నాడు

దాడి చేసినా దారి మళ్లుడే!

- అడ్డూఅదుపు లేని రేషన్ మాఫియా
- కేసులకూ వెరవక అక్రమ రవాణా - తరచూ దాడులు చేస్తున్నా పట్టించుకోని వైనం
- ఆరు నెలల్లో 95 కేసులు నమోదు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

అధికారులు దాడులు.. అక్రమ నిల్వల స్వాధీనం.. కేసులు నమోదు.. అయినా అక్రమార్కుల్లో మాత్రం మార్పు రావడం లేదు. పేదల ఇళ్లకు చేరాల్సిన రేషన్ బియ్యాన్ని బెరుకు లేకుండా పక్కదారి పట్టిస్తూ రూ.కోట్లు గడిస్తున్నారు. కేసులకు వెరవకుండా ఇంత బరి తెగింపు అంటే రాజకీయ అండ లేకుండా సాధ్యం కాదనే ఆరోపణలు వినవస్తున్నాయి.

వ్యవస్థలో ఎన్ని మార్పులు తెచ్చినా ప్రజాపంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యం పక్కదారి పట్టకుండా అడ్డు కట్ట వేయడం మాత్రం అధికారుల వల్ల కావడం లేదు. పల్నాడు జిల్లాలో ఇటీవల కాలంలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తరచూ తనిఖీలు, దాడులు చేసి పెద్ద ఎత్తున రేషన్ అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకుంటున్నారు. అయినా అక్రమార్కులు తమ పద్ధతి మార్చుకోవడం లేదు. రేషన్ బియ్యాన్ని బహుముఖ రూపాల్లో సేకరించి మిల్లుల్లో భారీగా నిల్వ చేస్తున్నారు. వాటిని రీసైక్లింగ్ చేసి సూపర్ ఫైన్ బియ్యం బ్యాగుల్లో నింపి

పలుమార్లు దాడుల్లో అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం బస్తాలు

సాధారణ బియ్యం మాదిరే మార్కెట్‌లో అమ్మేసుకుంటున్నారు.

పల్నాడు జిల్లాలో గత ఆరు నెలల నుండి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో పాటు పౌరసరఫరాల శాఖ, రెవెన్యూ అధికారులు అనేకచోట్ల ఆకస్మిక దాడులు, తనిఖీలు చేశారు. రైస్‌మిల్లులు, వాహనాల్లో వేల క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి 95 కేసుల వరకూ నమోదు చేశారు. పలువుర్ని నిందితులుగా గుర్తించి వారిపైనా కేసులు పెట్టినా నల్లబజారుకు బియ్యం తరలడం మాత్రం నియంత్రణ కావడం లేదు.

రెండ్రోజుల కిందట టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చదలవాడ అరవిందబాబు నేరుగా ఓ రైస్‌మిల్లులో భారీగా పిడిఎస్ అక్రమ నిల్వలు ఉన్నాయంటూ పట్టుకుని అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం దాచేపల్లిలోని ముత్యాలంపాడు రోడ్డులో రైస్‌మిల్లు వద్ద అక్రమంగా రవాణాకు లోడింగ్ చేస్తున్న 160 బస్తాల రేషన్ బియ్యాన్ని, రెండు వాహనాలను పట్టుకున్నారు. ఇవి పిడుగురాళ్ల మండల లెవల్ స్టాక్ పాయింట్ (ఎంఎల్‌ఎస్) పాయింట్ నుండి తెచ్చినట్లు సమాచారం. వారం కిందట యడ్లపాడు మండలం సంఘం గోపాలపురంలోనూ 270 బస్తాల వరకూ రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసే క్రమంలో పట్టుకుని నిందితుడు కె.సుబ్బారావుపై కేసు నమోదు చేశారు. సెప్టెంబర్‌లో ఈపూరు మండలంలో బియ్యం అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరు రేషన్ డీలర్లు, ఒక ▶ 2లో

11న గుంటూరు, పల్నాడు జిల్లాలకు సిఎం

- గుంటూరులో జాతీయ విద్యాదినోత్సవం, వంకాయలపాడులో ఐటిసి యూనిట్ ప్రారంభోత్సవానికి హాజరుకానున్న జగన్
- ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు

వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో ఏర్పాట్లపై చర్చిస్తున్న ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు

భారతదేశ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 11న గుంటూరు నగరంలో జరిగే జాతీయ విద్య దినోత్సవాల్లో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాల్గొంటారని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం పర్యటన ఏర్పాట్లను మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సెక్రటరీ ఎఎమ్‌డి ఇంతియాజ్, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, ▶ 2లో

ఎయిమ్స్ నమూనాను పరిశీలిస్తున్న మంత్రి విడదల రజిని, తదితరులు

వార్త మెయిన్‌లో

ఎయిమ్స్‌లో త్వరలో ఆరోగ్యశ్రీ

- తాగునీటి సరఫరా కోసం రూ.7.74 కోట్లు మంజూరు
- ఆస్పత్రి సందర్శనలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని

వారమైనా ఉపాధ్యాయులకు జీతాలేవి? : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. 8వ తేదీ వచ్చినా ఇప్పటికీ ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు చెల్లించకపోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. జెడ్‌పి, ప్రభుత్వ మేనేజ్‌మెంట్ ఉపాధ్యాయులకూ కొందరికి సైతం జీతాలింకా జమ కాలేదన్నారు. గృహ, వాహన, ఇతర రుణాలకు సంబంధించిన వాయిదాలు చెల్లింపు గడువు దాటిపోవటం వల్ల పెనాల్టీలు భరించాల్సి వస్తోందని, ఇప్పటికైనా ఉపాధ్యాయులందరికీ జీతాలు చెల్లించాలని కోరారు.

యథేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు

- పొక్లెయినర్‌ను స్వాధీనం చేసుకున్న అధికారులు
- తనిఖీలను ముందే పసిగట్టిన అక్రమార్కులు

ప్రజాశక్తి - నకరికల్లు

అనుమతులేమీ లేకుండానే ఎర్రమట్టిని యథేచ్ఛగా తవ్వుతున్న పొక్లెయినర్‌ను మైనింగ్, విజిలెన్స్ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని త్రిపురాపురం పంచాయతీ పరిధిలోని కొండ చుట్టూ ఉన్న భూమిలో ఎర్ర మట్టి క్వారీ కొన్నేళ్ల కిందట ఉండేది. అయితే క్వారీయింగ్ గడువు పూర్తి కావడంతో దాన్ని రెన్యువల్ చేయలేదు. అయినా రెండేళ్లుగా ఇక్కడ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, ట్రాక్టర్ మట్టిని రూ.800కు, టిప్పర్ అయితే రూ.ఐదారు వేలకు అమ్ముతున్నారని స్థానికుల ద్వారా తెలిసింది. ఈ నేపథ్యంలో అధికారులకు ▶ 2లో

7 అడుగులేసి 7 నెలలైనా కాకుండానే..

- ట్రావెల్స్ బస్సు ఢీకొని యువ దంపతులు మృతి
- ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే..
- పని విరామంలో టీ తాగి వస్తుండగా ప్రమాదం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్



మృతి చెందిన కృష్ణవేణి, పవన్‌కుమార్ దంపతులు (ఫైల్)

వాళ్లిద్దరూ నూతన దంపతులు. ఆరు నెలల క్రితమే వివాహమైంది. ఇద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేశారు. సెలవులకు ఇంటికి వచ్చి.. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో విధులు నిర్వహిస్తున్నారు. రాత్రుళ్లు కూడా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఇద్దరూ ఇంటిలోనే పనిచేస్తున్న క్రమంలో సరదాగా బయటకు వెళ్లి.. టీ తాగి వచ్చి పనిచేద్దామని భావించారు. బైక్‌పై చాయ్ సెంటర్‌కు వెళ్లి.. టీ తాగి.. ఇంటికి వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ▶ 2లో

వంకాయాలపాడులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ , ఎస్‌పి

11న గుంటూరు, పల్నాడు జిల్లాలకు సిఎం

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే షేక్ మహమ్మద్ ముస్తఫా, మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి, డిప్యూటీ మేయర్లు బాలవజ్రబాబు, సజీలా తదితరులతో కలసి కలెక్టర్ సోమవారం పరిశీలించారు. గుంటూరులోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో హెలిప్యాడ్, జింఖాన ఆడిటోరియం, వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఆడిటోరియంను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11వ తేదీ మైనారిటీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం అనుకూలంగా ఉంటున్నందున ఇక్కడ తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ప్రభాకరరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి మహమ్మద్ ఘని పాల్గొన్నారు.

నరసరావుపేట :పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం వంకాయలపాడు వద్ద ఐటిసి సంస్థ నిర్మించిన గ్లోబల్ స్పైసెస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్ ప్రారంభోత్సవం కోసం ఈనెల 11న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ శివశంకర్ సోమవారం పరిశీలించారు. సిఎం ప్రారంభించనున్న యునిట్‌ను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. యూనిట్‌లోని వివిఐపి రాకపోకల మార్గం, పర్యటన ప్రదేశాలను, యూనిట్ ప్రారంభోత్సవ ప్రదేశాన్ని, హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి ఐటిసి అధికారులతో మాట్లాడారు. అనంతరం సిఎం పర్యటనపై వివిధ శాఖల అధికారులు, ఐటిసి ప్రతినిధులతో సమీక్షించారు. పరిశీలనలో నరసరావుపేట ఆర్‌డిఒ ఎం.శేషిరెడ్డి, డీఎస్పీ చినవిజయభాస్కరరావు, చిలకలూరిపేట రూరల్ సిఐ అచ్చయ్య పాల్గొన్నారు.

నేడు, రేపు జిల్లాలో ఎస్‌టి కమిషన్ పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు, కమిషన్ సభ్యులు 8,9 తేదీలలో గుంటూరు జిల్లాలో పర్యటించనున్నారు. 8న ఉదయం 8.45 గంటలకు పెదకాకాని మండలం నంబూరు ఎస్‌టి కాలనీలో గిరిజనులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం బుడంపాడులో10.30 ఎస్‌టి కాలనీ గిరిజన ప్రజలతో, మద్యాహ్నం 12.15 గంటల నుండి తెనాలిలో, 3 గంటలకు ఫిరంగిపురం ప్రజలతో సాయంత్రం 5.30 గంటలకు మేడికొండూరు మండలం, సిరిపురంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తారు. 9వ తేది ఉదయం 9 గంటలకు స్థానిక బావోజినగర్‌లో ఎస్‌టి ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ గిరిజన ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తారు. మద్యాహ్నం 12.30 నుండి 1.30 వరకు జిల్లా పరిషత్ హాల్‌లో ఎస్‌టి నాయకులతో ముఖాముఖి కార్యక్రమం వుంటుంది. 2.30 నుండి జిల్లా అధికారులతో ఆర్‌ఓఆర్ ఎస్‌టి బ్యాక్ లాగ్స్ ఖాళీలు, గిరిజనలకు సంక్షేమ పథకాల అమలు, సంబంధిత అంశాలపై జిల్లా అధికారులతో కలక్టరేట్‌లో సమీక్ష నిర్వహిస్తారు.

దాడి చేసినా దారి మళ్లుడే!

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్‌డియు ఆపరేటర్‌పై కేసు నమోదు చేశారు. రెండు నెలల కిందట సత్తెనపల్లి మండలం కొమెరపూడి రైస్‌మిల్లులో 858 క్వింటాళ్ల స్వాధీనం చేసుకొని నిర్వాహనపై కేసు నమోదు చేశారు. జిల్లాలోని చిలకలూరిపేట, సత్తెనపల్లి, వినుకొండ, దుర్గి, నూజెండ్ల, బొల్లాపల్లి, కారంపూడి తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేసిన అధికారులు రీసైక్లింగ్‌కు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

అయినా ఇవేమీ అక్రమార్కులను ఒకడుగు వెనక్కు వేయించలేకపోతున్నాయి. రేషన్ షాపులతోపాటు ఎమ్‌డియు వాహనాల ఆపరేటర్లనూ అక్రమార్కులు ప్రలోభపెట్టి తమ దారికి తెచ్చుకుంటున్నారు. కిలో బియ్యానికి రూ.10 చొప్పున కార్డుదారులకు ఇప్పించి ఆ బియ్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారు. అక్రమార్కులకు రాజకీయ పలుకుబడి ఉండడం, అక్రమార్జునలో ఎవరి వాటా వారికి ఇవ్వడం వల్ల వీరికి శిక్షలు పడడం లేదని, అందువల్లే వారిని కట్టడి చేయలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. అయితే కార్డుదారులకు రేషన్ పంపిణీ చేసే 1-15 తేదీల్లో ప్రధానంగా కేంద్రీకరించి సరఫరాను పర్యవేక్షిస్తే కొంత మేరకైనా అక్రమాలకు అడ్డు కట్ట వేయొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

7 అడుగులేసి 7 నెలలైనా కాకుండానే..

(మొదటి పేజీ తరువాయి)

అతివేగంతో వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన దంపతులను ఆసుపత్రికి తరలించేలోపే మృత్యువాతపడ్డారు. దీనిపై మార్టూరు ఎస్‌ఐ ఎస్వీ రవీంద్రారెడ్డి కథనం ప్రకారం..

పంగులూరు మండలం రాంకూరుకు చెందిన మిన్నెకంటి పవన్‌కుమార్(27)కు పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం వడ్లమూడివారిపాలేనికి చెందిన కృష్ణవేణి(26)తో ఈ ఏడాది మేలో వివాహమైంది. దంపతులిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తూ వివాహం అనంతరం రాంకూరులోని ఇంటి వద్దనే వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి తమ గ్రామానికి సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద టీ తాగడానికి బైక్‌పై వెళ్లారు. టీ తాగిన అనంతరం ఇంటికి వెళ్లడానికి బైక్‌పై రోడ్డు దాటు తుండగా విజయవాడ నుండి బెంగళూరు వెళ తున్న రాజేష్ ట్రావెల్స్‌కు చెందిన ఓల్వో బస్సు అతివేగంగా వచ్చి వీరి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై నుండి కిందపడిన దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన టోల్ ప్లాజా సిబ్బంది మార్టూరు పోలీసులకు సమాచారమిచ్చారు. క్షతగాత్రులను హైవే అంబులెన్సులో ముందుగా అద్దంకికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో అద్దంకి 108 వాహనంలో ఒంగోలు తరలించారు. మార్గమధ్యలో పవన్‌కుమార్ మృతిచెందాడు. కృష్ణవేణిని ఒంగోలు కిమ్స్ వైద్యశాలకు తరలించే లోపే ప్రాణాలు కోల్పోయింది. ఘటనాస్థలాన్ని మార్టూరు ఎస్‌ఐ రవీంద్రారెడ్డి పరిశీలించారు. కృష్ణా జిల్లా గుంటుపల్లికి చెందిన ట్రావెల్స్ బస్సు డ్రైవర్ దొప్పల సురేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. పవన్, కృష్ణవేణి దంపతుల మృతదేహాలకు మార్టూరులోని ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ప్రమాదానికి కారణమైన ట్రావెల్స్ బస్సును స్టేషన్‌కు తరలించారు. యువ దంపతులు మృతితో రాంకూరులో విషాదం నెలకొంది. గ్రామస్తులు, బంధువులు పెద్ద ఎత్తున మార్టూరులోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని విలపించిన తీరు చూపరులనూ కలిచివేసింది. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

యథేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై సమాచారం వెళ్లడంతో గుంటూరు మైనింగ్ విజిలెన్స్ అధికారి టి.కొండారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు చేశారు. అధికారులు వస్తున్నారనే విషయం ముందే తెలిసిన అక్రమార్కులు వాహనాలేమీ అటుగా వెళ్లకుండా చూసుకున్నారు. పొక్లెయినర్ డ్రైవర్ సైతం పరారయ్యాడు. మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు వాహనం నండర్ ఆధారంగా నకరికల్లుకు చెందిన వ్యక్తిగా గుర్తించి యజమానిపై కేసు నమోదు చేశారు. పొక్లెయినర్‌ను త్రిపురాపురం ఇన్‌ఛార్జి విఆర్‌ఒ యువరాజుకు స్వాధీనం చేశారు. మట్టిని ఎంత వరకు అక్రమంగా తవ్వారు? దీనికి బాధ్యులు ఎవరు? అనేదానిపై విచారణ చేసి రెండ్రోజుల్లో సర్వే చేస్తామని కొండారెడ్డి తెలిపారు. అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని కొండారెడ్డి సూచించారు.

లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కొల్లిపర

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మున్నంగి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి గత మూడేళ్లుగా అందిన సంక్షేమ పథకాలతో లబ్ది పొందిన వారి వివరాలతో కూడి కరపత్రాలను అందజేసి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి. పద్మావతి, సర్పంచ్ వి.దీనమ్మ , ఎంపిటిసిలు శ్రీలక్ష్మి, రామయ్య, మండల పార్టీ అధ్యక్షులు చంద్ర రెడ్డి, ఉపసర్పంచ్ నాగిరెడ్డి, ఎంపిడిఓ పి శ్రీనివాసులు, తహశీల్దార్ నాంచారయ్య, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మేడికొండూరు

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పలు రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన మేడికొండూరు ఎస్సీ కాలనీలో సోమవారం రాత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే శ్రీదేవి గడపగడపకు తిరిగి సంక్షేమ పథకాలతో లబ్ది పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోరివి చెన్నయ్య, కొరివి కిషోర్, మండల కన్వీనర్ తాళ్లూరు వంశీ, బాలస్వామి పాల్గొన్నారు.

న్యాయమూర్తులు బదిలీ

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

పలువురు న్యాయమూర్తులను బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు కార్మిక న్యాయస్థానంలో న్యాయమూర్తిగా పని చేస్తున్న జునైద్ అహ్మద్ మౌలానాను శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేశారు. కార్మిక న్యాయస్థానానికి ఇన్‌ఛార్జి న్యాయమూర్తిగా గుంటూరు మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణారావును నియమించారు. గుంటూరు 6వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా పని చేస్తున్న విఎఎల్ సత్యవతిని గుంటూరులో ఖాళీగా ఉన్న రెండో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా బదిలీ చేశారు. 6వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా గుంటూరులోని 5వ ఆదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఆర్.శ్రీలతను ఇన్‌ఛార్జిగా నియమించారు.

భార్యను హింసించిన కేసులో జైలు

ప్రజాశక్తి-తెనాలి:భార్యను వేదింపులకు గురిచేసిన భర్తకు జైలు శిక్ష, జరిమానా విదిస్తూ న్యాయమూర్తి సోమవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం స్థానిక చినరావూరుతోటకు చెందిన జొన్నా కృష్ణవేణికి భర్త చనిపోవటంతో తల్లితో కలిసి జీవిస్తోంది. పట్టణంలోని ఓ క్యాటరింగ్ నిర్వహణలో పనిచేస్తోంది. ఈనేపథ్యంలో అక్కడ జొన్నా గోపి పరిచయమయ్యాడు. గోపిప్రేమించానని నమ్మించి, పెళ్లికి విబేదించాడు. కృష్ణవేణి పట్టణ ఒన్‌టౌన్ పోలీసులను ఆశ్రయింటంతో కేసు నమోదు చేశారు. విచారణ సమయంలో ఇరువురూ రాజీ పడి 2020 జనవరి 30న వివాహం చేసుకున్నారు. వీరికి ఒక బాబు ఉన్నాడు. కృష్ణవేణిని గోపి ఆనుమానించి, వేదించటం ప్రారంభించాడు. 2022 మార్చి 20న మద్యంసేవించి, కృష్ణవేణిని చంపేస్తానంటూ బెదిరించారు. ఆమె 100కి ఫోన్‌చేయటంతో పోలీసులు అక్కడికి చేరుకోవటాన్ని గమనించి గోపి పారిపోయాడు. ఒన్‌టౌన్ ఎస్‌ఐ కేసు నమోదు చేశారు. విచారణ పూర్తయిన నేపథ్యంలో నిందితుడికి రూ.1000 జరిమానా, ఏడాది జైలు శిక్ష విదిస్తూ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి రహంతుల్లా తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి పరిశపోగు సునీల్‌కుమార్ వాదించారు.

వేధింపుల కేసులో రౌడీషీటర్‌కు జైలు

ప్రజాశక్తి-తెనాలి:తన కుమార్తెను వేదిస్తున్నాడంటూ తండ్రి ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేయగా, విచారణానంతరం నిందితునికి జైలు శిక్ష, జరిమానా విదిస్తూ న్యాయమూర్తి సోమవారం తీర్పునిచ్చారు. టూటౌన్ సిఐ ఎస్.వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం ఐతానగర్‌కు చెందిన తాడిబోయిన మాధురిని అదే ప్రాంతానికి చెందిన రౌడి షీటర్ వేదిస్తున్నాడంటూ ఆమె తండ్రి రవికుమార్ 2021 నవంబర్‌లో పోలీసులకు పిర్యాదు చేశాడు . దీనిపై అప్పటి టూటౌన్ సిఐ బి.కోటేశ్వరరావు ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. నిందితుడు భరత్‌ను అరెస్ట్ చేసేందుకు యత్నించగా ఐతానగర్ చెరువులో దూకి, పోలీసుల నుంచి తప్పించుకున్నారు. దీనిపైనా పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు. కేసుకు సంబందించిన వాదనలు సోమవారం పూర్తికావటంతో ఫోక్సో కోర్టు జడ్జి సీతారామ కృష్ణారావు నిందితునికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విదిస్తూ తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున పిపి శ్యామల వాదించారని సిఐ ఎస్. వెంకటరావు తెలిపారు.

బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టాలి

ప్రజాశక్తి- పెదనందిపాడు రూరల్ : బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాకుమాను మండలం అప్పాపురం సచివాలయ మహిళా పోలీస్ కె. దుర్గ విజ్ఞప్తి చేశారు. అప్పాపురం ఎంపిపి పాఠశాలలో సోమవారం బాల,బాలికలకు, తల్లిదండ్రులకు లైంగిక వేధింపులపై అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ దుర్గ గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి వివరించారు. చైల్డ్ లైన్ నెంబర్ 1098, దిశ హెల్ప్ లైన్ 112, ఉమన్ హెల్ప్ లైన్181, ఏపీ పోలీస్ 100, ఎమర్జెన్సీ 108 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఉపాధ్యాయుని మహమ్మద్ షహనాజ్ బేగం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కరాటేలో రేయాన్ష్‌కు బంగారు పతకం

ప్రజాశక్తి-గుంటూరు

మంగళగిరిలో జపాన్ షిటోర్యూ కరాటే స్కూల్ నిర్వహించిన కరాటే పోటీల్లో గుంటూరులోని స్టెమ్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న రేయాన్ష్ నరసింహా 11 సంవత్సరాల కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించి మొదటి స్థానంలో నిలిచాడని పాఠశాల ప్రిన్సిపాల్, రెవరెండ్ ఫాదర్ భరత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థికి ప్రశంసాపత్రం అందచేశారు. పాఠశాల అకడమిక్ డైరెక్టర్ దిలీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

చెక్కబల్ల బండి అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి :పట్టణంలోని బ్రహ్మానందపురానికి చెందిన అంబన్న కు చెక్క బల్ల బండి అందజేశారు. చిరువ్యాపారం నిర్వహించే అంబన్న తనకు బండి కావాలని స్థానికంగా ఉన్న టీమ్ ఆర్‌కె సభ్యుల దృష్టికి తీసుకెళ్ళారు. విషయాన్ని ఎమ్మెల్యేకు సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన ఆయన చెక్క బల్ల బండిని బాధితుడికి అందజేశారు.

పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-కొల్లిపర

పురుగుమందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని వల్లభాపురంలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన యువకుడు మక్కే నవీన్ (21) ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం మధ్యలోని ఆపివేసి ఇంటి వద్ద ఉంటున్నాడు. వ్యక్తిగత కారణాలు నేపథ్యంలో మనస్థాపానికి గురైన అతను ఆదివారం రాత్రి పురుగుమందు తాగి మృతి చెందాడు. మృతుడి తండ్రి శ్రీనివాసరావు సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్.రవీంద్రారెడ్డి తెలిపారు.

ఫిర్యాదులను పరిష్కరించి నమ్మకాన్ని పెంచాలి : ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రవి శంకర్ రెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట

స్పందనలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి పోలీసులు వేగంగా స్పందించాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి అన్నారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 63 ఫిర్యాదులు అందగా వీటిలో కుటుంబ, ఆస్తి వివాదాలు ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. పోలీసులు సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి పోలీసులపై నమ్మకం కల్పించాలని చెప్పారు. ప్రజలు ఏ ఆపత్కాలంలో ఉన్నా తక్షణ సాయం కోసం 100కు సంప్రదించాలని, లేదా దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి, నరసరావుపేట, గురజాల, దిశా డీఎస్పీలు విజయభాస్కరరెడ్డి, విజయభాస్కరరావు, రవిచంద్ర పాల్గొన్నారు.

మేం కొన్న స్థలాన్ని పక్కవాళ్లు ఆక్రమించారు

పిడుగురాళ్ల మండలం గుత్తికొండలో తాము కొనుగోలు చేసిన 5 సెంట్ల స్థలాన్ని పక్క స్థలయం యజమాని వాలూ నాయక్ ఆక్రమించారని, ఖాళీచేయాలని అడుగుతుంటే అతనితోపాటు అతని కుటుంబ సభ్యులు, అనుచరులు చంపుతామంటూ బెదిరిస్తున్నారని గుంటూరు నగరంలోని గోరంట్లకు చెందిన సందు సురేష్‌బాబు ఫిర్యాదు చేశారు. ఆ స్థలాన్ని గుత్తికొండకు చెందిన మాగులూరు చిరంజీవి వద్ద తాను ఈ ఏడాది జనవరిలో కొనుగోలు చేశానని, ఆ స్థలాన్ని ఆక్రమించిన వాలూ నాయక్ ఇంటి నిర్మాణానికి యత్నిస్తున్నారని తెలిపారు. తాను ప్రశ్నిస్తే దుర్భాషలాడుతూ చంపుతామని బెదిరిస్తున్నారని వాపోయాడు. దీనిపై పిడుగురాళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశామని, అయితే స్థలం అమ్మిన చిరంజీవిగాని, ఆక్రమించిన వాలూనాయక్ గానీ స్టేషన్‌కు వచ్చి సమాధానం ఇవ్వడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరారు.

చోరీ ఫిర్యాదుపై పోలీసుల నిర్లక్ష్యం

గుంటూరు నుండి బస్సులో మాచర్లకు వచ్చిన తాను మరొకరి కోసం బస్టాండ్‌లో ఎదురు చూస్తుండగా బంగారం, డబ్బు ఉన్న తన బ్యాగ్‌ను ఎవరో అహరించారని గుంటూరు నగరంలోని సంగడిగుంట ప్రాంతానికి చెందిన బత్తుల రమణ ఫిర్యాదు చేశారు. దీనిపై తాను ఓ వ్యక్తిని అనుమానిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని, దీనిపై చర్యలు తీసుకుని చోరీకి గురైన రూ.2.20 లక్షల సొత్తును రికవరీ చేయాలని కోరారు.

గల్లంతైన యువకుడు మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని పెదకొండూరుకు చెందిన యువకుడు శుద్ధపల్లి రాఘవులు కృష్ణా నదిలో ఆదివారం గల్లంతైన సంగతి తెలిసిందే. సోమవారం ఉదయం నుండి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం నదిలో గాలింపు జరిపారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ప్రమాదం జరిగిన సుమారు 100 మీటర్ల దూరంలో మృతదేహం లభ్యమైంది. తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం తర్వాత మృతదేహాన్ని రాఘవులు కుటుంబ సభ్యులకు దుగ్గిరాల పోలీసులు అప్పగించారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	35,407
మిర్చి ఎగుమతి	:	33,048
మిర్చి నిల్వ	:	12,568

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000- 27,500
నెం.5	10,500- 20,200
341	13,000 - 27,000
4884	22,500 - 22,500
నాన్ ఎసి	
తేజ	7,000- 26,200
బడిగి	20,000 - 28,000
దేవనూరు డీలక్స్	13,500 - 27,000
తాలుకాయలు	4,500 - 13,500
ఎసి	
334	14,000 - 27,500
నెం.5	14,500- 25,500
341	22,000 - 27,000
4884	23,000 - 25,000
తేజ	12,500 - 25,000
బడిగి	23,000 - 23,000
దేవనూరు డీలక్స్	27,000 - 27,500
తాలుకాయలు	4,000- 12,500

మద్యం తాగి ఇంటిని తగలబెట్టిన అల్లుడు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

గొల్లపాలెంకు చెందిన దార్ల ముసలయ్యకు ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి. పెద్ద కుమార్తె ప్రసాదమ్మకు సుమారు పందొమ్మిదేళ్ల క్రితం సత్తెనపల్లి మండలం, గుడిపూడి గ్రామానికి చెందిన కాసిమాల విద్యాసాగర్‌తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు. భార్యతో విద్యాసాగర్ తరచుగా గొడవ పడుతుండేవాడు. దీంతో, వాళ్లిద్దరిని సుమారు పది రోజుల క్రితం విద్యాసాగర్ మామ గొల్లపాలెం తీసుకుని వెళ్లాడు. విద్యాసాగర్ తన భార్యను రోజు కొడుతుండటంతో ఆమెను గొల్లపాలెం లోనే తనకు అన్న వరుస అయిన దార్ల వేళాంగిణి రాజు ఇంట్లో ఉంచాడు. ఆదివారం రాత్రి పదకొండు గంటల సమయంలో విద్యాసాగర్ బాగా మద్యం తాగి వచ్చి నిద్రపోతున్న తన మామతో గొడవపడ్డాడు. అతన్ని ఇంట్లో నుండి బయటకు తరిమేశాడు. బైక్ లో నుండి పెట్రోల్ తీసి మామ ఇంటిని తగులబెట్టాడు. ఈ ఘటనలో సిమెంటు రేకుల ఇల్లు దగ్ధమవడంతో సుమారు రూ. 50,000 నష్టం కలిగిందని ముసలయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఫిరంగిపురం ఎస్ఐ శ్రీలక్ష్మీనారాయణ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Notice
IN THE COURT OF THE PRL.DIST.JUDGE::GUNTUR
I.A.No:93/2020 in A.S.No: /2020
Between:
Mallela Akkamma@Hymavathi ...Petitioner/ Appellant
AND
Tirumalasetti Sambasiva Rao ....Respondent
To,
Tirumalasetti Samba Siva Rao,
S/o.Veeraiah, R/o.Nehrunagar 6 th line,
Near Fair Price Shop, Guntur Town,
Guntur Dist.
పై నెంబరు I.A No: 93/2020లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:21-11-2022న ఉ.గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:21-11-2022
జూపూడి రంగరాజు,
జూపూడి యజ్ఞ దత్తు,
పిటీషనరు/అప్పీలెంట్ తరపు అడ్వకేట్స్,
గుంటూరు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: తెనాలి
ఓ.యస్.నెం. 37/2022
బిట్వీన్
చిగురుపాటి పద్మావతి ...వాది
మరియు
వెలగ శ్రీ దేవి అండ్ ఇతరులు ...ప్రతివాదులు
వాది తరుపు దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన:
టు
2వ ప్రతివాది:-
వలివేటి కృష్ణ చైతన్య, వయస్సు 30సం॥, ప్రవేటు ఎంప్లాయి, పెదవడ్లపూడి, మంగళగిరి మండలం.
యీ పై నెంబరు దావాలో ను మరియు ఐ.ఎ.నెం. 43/2022లోను మీరు 2వ ప్రతివాది మరియు 2వ రెస్పాండెంట్ అయివున్నారు. యీ నెంబరు దావాలోను మరియు ఐ.ఎ.నెం. 43/2022 లోను శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిపర్యాయములు మీకు నోటీసులు పంపినసూ, తీసుకోనందున, యీ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు శ్రీకోర్టువారు ఆర్డరు వేసివున్నారు. సదరు యీ పై నెంబరు దావా మరియు పిటీషను మీ నోటీసులకై ది.14-11-2022న వాయిదా అయివున్నది. ది.14-11-2022న ఉదయం 10-30 గంటలకు మీరు యీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకోగలరు. అలా కాని ఎడల సదరు యీ నెంబరు దావా మరియు పిటీషను మీ పరోక్షములో తీర్మానింపబడునని యిందుమూలంగా మీకు తెలియచేయడమైనది.
వాయిదా:14-11-2022
ఇట్లు
మద్ది మల్లిఖార్జునరావు,
వాది తరుపు అడ్వకేట్,

దస్తావేజు పోయినవి
శ్రీ కేతావత్ వస్త్రాం నాయక్ తండ్రి కేతావత్ గుండియా. డాక్యుమెంట్ నెం. ఒరిజినల్ 2314/1966 నెంబరు గల ఒరిజినల్ దస్తావేజు కాగితాలను జిరాక్స్ నిమిత్తము కొత్తపేట నుండి చిన్నరావూరు ఇంటికి వెళుతుండగా మార్గమధ్యలో 5-11-2022న జారీ పడిపోయినది. తిరిగి ఎంత వెతికిన దొరకలేదు. కావున పైన తెలిపిన ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు గాని లేదా ఫోన్ నెం.కు సమాచారము ఇవ్వగలరు.
ఇట్లు
మా చిరునామా
కేతావత్ శ్రీను నాయక్,
తండ్రి, కేతావత్ వస్త్రాం,
డోర్.నెం. 20-31-14
చిన్నరావూరు, తెనాలి-522201
సెల్.నెం.8332896749

దస్తావేజులు పోయినవి
తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామానికి చెందిన కొల్లి శ్రీనివాసరెడ్డి s /o కొల్లి వెంకటేశ్వరరెడ్డి అనే నాకు గుంటూరు రూరల్ మండలం గోరంట్ల గ్రామం లోని సర్వే నంబర్ 404, ప్లాట్ నంబర్ 19,192.1/2 చ.గ ఖాళీ స్థలం కలదు. నా పేరిట ఉన్న దస్తావేజు నంబర్ 17782/2006. దాని తాలూకు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ తో కూడిన విక్రయ దస్తావేజు నెంబర్ 5041/2000. పెదపరిమి గ్రామం నుంచి తుళ్లూరు గ్రామానికి వెళ్తుండగా పోయినవి.ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నంబర్ కు సంప్రదించగలరని మనవి.
ఫోన్ నంబర్.9848804789

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జికోర్టు :పిడుగురాళ్ళ
ఓ.యస్.నెం. 18/2021
బిట్వీన్:
బండి రామరెడ్డి ...వాది
మరియు
వేమా శివ ...ప్రతివాది
టు,
వేమా శివ తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు 34సం॥, వ్యాపారం, R/o.డోర్ నెం. 7-42/1, బ్రహ్మణ పల్లి గ్రామం, పిడుగురాళ్ళ మండలం, గుంటూరుజిల్లా.
పై నెంబరు దావాలో మీకు కోర్టు వారు పలుమార్లు సమన్లు పంపిననూ తీసుకొనక, కాలయాపన చేయుచున్నందున సదరు కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచమని ఆర్డరు వేసి ఉన్నారు. ది.15-11-2022న ఉదయం గం 10-30ని॥లకు పైన తెలిపిన కోర్టునందు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారాగాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. అట్లు కానియెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది:15-11-2022
కుండా ఏడుకొండలు,
ది.8/11/2022, **వాది తరపు న్యాయవాది,**
పిడుగురాళ్ళ. **పిడుగురాళ్ళ.**

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం 105/2022
బిట్వీన్:
Badugu Sesikala ....వాది
ఎదిరి
Kasavajjala Naga Muni Sivarama Deekshithulu .... ప్రతివాది
To,
Kasavajjala Naga Muni Sivarama Deekshithulu, S/o CH.Subbaih, D.No. 22/159 2nd line, Bharat pet, Guntur.
పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.17-11-2022వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 17-11-2022
T.Ramesh,
K.Koteswara Rao,
పిటీషనర్/వాది డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్స్
పొన్నూరు/తెనాలి,సెల్:9848633673

మహారాజశ్రీ తెనాలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం 778/2021
బిట్వీన్:
Kota Rama Chandra ....వాది
ఎదిరి
Kurapati Rajyalakshmi and others ...ప్రతివాదులు
To,
D1 Kurapati Rajyalakshmi,
W/o Late Sudhakar
D2 Kurapati Richa, D/o Late Sudhakar.
Both are R/o. D.No. 21-10-5.
Ramalingeswarapet, Tenali.
D5.Yalavarthi Lakshmi Sudha, D/o Late Venkata Krishna Prasad, D.No. 20-5-2A,
Ramalingeswarapet, Tenali.
పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.24-11-2022వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 24-11-2022
Jampani Adi Narayana
వాది తరపు అడ్వకేట్
తెనాలి, సెల్:855026628

ప్రకటన
మహారాజశ్రీ తెనాలి 1 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్.నెం. 798/2021
వెంగలశెట్టి సుబ్బారావు ...వాది
మరియు
గంటా నాగేశ్వరరావు ...ప్రతివాది
టు,
గంటా నాగేశ్వరరావు, తండ్రి కోటేశ్వరరావు, తమ్మవరం గ్రామం, పెదకూరపాడు మండలం, గుంటూరు జిల్లా.
పై నెంబరు దావాలో మీకు శ్రీకోర్టు ద్వారా, రిజిష్టర్ పోస్టు ద్వారా అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు పంపించవలసినదిగా పై కోర్టువారు ఆర్డర్ వేస్తు పై నంబర్ దావాను ది.23-11-2022వ తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీకోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడునని తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది: 23-11-2022
ఇట్లు
జి.యస్.నాగేశ్వరరావు
హెచ్.గౌరి శంకర్,
టి.రామకృష్ణ,
వాది తరపు న్యాయవాదులు,
తెనాలి, గుంటూరు జిల్లా.
సెల్.నెం. 9703759523

మహారాజ శ్రీ నంద్యాల జిల్లా ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
H.M.O.P. 22/2022
తిక్కా భాస్కర్ S/o వీరన్న,
గుంతకందాల (గ్రామం),
వెలుగోడు (మం), నంద్యాల (జిల్లా). ...అర్జీదారుడు
V/s
తిక్కా హరిణి అలియాస్ దేవిరెడ్డి హరిణి
W/o తిక్కా భాస్కర్ D/o దేవిరెడ్డి క్రిష్ణ,
మెరీస్‌పేట, తెనాలి టౌన్, గుంటూరు జిల్లా.
...రెస్పాండెంటు
<u>నోటీసు</u>
ఇందుమూలముగా రెస్పాండెంట్ వారికి తెలియజేయడం మేమనగా పై కేసులో అర్జీదారుడు మీ నుండి విడాకులు మంజూరు చేయాలని కోరుతూ పై కోర్టులో అర్జిదారు మీ పైన అర్జి దాఖలు చేసినాడు. సదరు కేసులో మీరు హాజరు కావాలని 18-11-2022వ తేదికి వాయిదా వేసినారు. కావున రెస్పాండెంటు అయిన మీరు పైన తెలిపిన తేదిన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై మీరు గాని మీ తరపున న్యాయవాది ద్వారా గాని మీ తరుపున సంజాయిసి చెప్పుతూ రిటన్ స్టేట్‌మెంట్ ను దాఖాలు చేసుకొవలసినదిగా తెలపడమైనది. కావున మీరు పై తేదిన పైన తెలిపిన కోర్టుకు హాజరుకాని యెడల సదరు కేసును నీ పరోక్షము నందు చట్టరీత్య తగిన విధముగా తీర్మాణించబడను.
(కోర్టువారి ఉత్తర్వుమేరకు)
వాయిదా తేది : 18-11-2022
కంచర్ల. గోవిందరెడ్డి,
B.Sc, BL,
న్యాయవాది,
ఆత్మకూరు,
నంద్యాల జిల్లా - 518422

పౌష్టికాహారం అందించడంలో అశ్రద్ధ వద్దు

ప్రజాశక్తి - మాచర్ల

అంగన్‌వాడి కేంద్రాల పరిధిలోని గర్భిణిలకు పౌష్టికాహారం అందించడంలో ఆశ్రద్ధ వహించవద్దని మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు ఆదేశించారు. పట్టణంలోని 3 అంగన్‌వాడి కేంద్రాలను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. గర్భిణిలు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాల్సింది కోరారు. అంగన్ వాడి కేంద్రాలకు రాలేని వారికి మహిళా వాలంటీర్ల ద్వారా వారికి ఆహారం అందజేయాలని ఆదేశించారు. ఆయా అంగన్‌వాడి కేంద్రాల వారిగా గర్భిణిలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య స్థితిని, ఇతర పరిస్థితులను ఆంగన్‌వాడి కేంద్రాల ఇన్‌చార్జిలు, సచివాలయాల ఎ.ఎన్.ఎంలు, మహిళా పోలీసులు సంయుక్తంగా మానిటిరింగ్ చేయాలన్నారు.

ఘనంగా సర్ సివి రామన్ జయంతి

ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని మునుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సర్ సివి రామన్ జయంతి వేడుకలు నిర్వహించారు. సైన్సులో నోబెల్ పురస్కారం పొంది ప్రపంచంలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించారని సివి రామన్‌ని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా భౌతిక, రసాయన శాస్త్రాలలో రెండు నోబెల్ బహు మతులను పొందిన మేరీ క్యూరీ, స్వాతంత్ర్య సమర యోధుడు బిపిన్ చంద్ర పాల్, రైతు నాయకుడు ఆచార్య ఎన్.జి.రంగా జయంతులను కూడా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య, పీసి చైర్ పర్సన్ ఎం.మాధవి పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో 11న గూడ్స్ వెహికల్స్ కార్మికుల యూనియన్ ప్రథమ మహాసభను

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

పిడుగురాళ్ల పట్టణంలో ఈనెల 11న పల్నాడు జిల్లా త్రీ విల్స్, టూ విల్స్, గూడ్స్ వెహికల్స్ కార్మికుల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా కన్వీనర్ ఎం.హరిపోతురాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వాహన డ్రైవర్లకు కరపత్రాలిచ్చి ప్రచారం చేశారు. రోడ్డు ట్రాన్స్‌పోర్టు రంగంలో తీసుకొని వచ్చిన నూతన చట్టాలను వ్యతిరేకించటానికి ఆటో వర్కర్స్ అంతా ఐక్యంగా పోరాటం చేయాలని, ఈ పోరాటాలకు భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పల్నాడు జిల్లాల్లో ప్రథమంగా జరుగుతున్న గూడ్స్ వెహికల్స్ ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని, అన్ని ప్రాంతాల నుంచి ఆటో వర్కర్స్ అందరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

ప్రజాశక్తి- నరసరావుపేట

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగియుండాలని నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పల పాడులోని ప్రసన్న సాయిరామ్ కళ్యాణ మండపంలో సోమవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు న్యాయవాది రాధిక అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆస్తి పంపకాలలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కు ఉందని, గృహ హింస చట్టం ద్వారా మహిళలు ఇబ్బంది పడకుండా రక్షణ పొందే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే పిల్లలపై చట్టపరమైన చర్యలకు అవకాశాలు ఉన్నాయన్నారు. భార్య, భర్త నుండి విడిపోవాల్సి వస్తే భర్త ఆదాయాన్ని అనుసరించి విచారణ చేసి భరణం పొందవచ్చన్నారు. అదే విధంగా ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు నడపాలని సూచించారు. సదస్సులో న్యాయ వాదులు అమూల్య, నాగయ్య, ఎ ఎస్.ఐ భాస్కరరరావు, పారాలీగల్ వాలంటీర్ జి.రమేష్‌కుమార్, సర్పంచ్ అం జయ్య, ఉప సర్పంచ్ ఎన్ .వీరాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవేందర్‌రెడ్డి

ప్రజల ఆరోగ్య సంరక్షణలో వైద్యుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - మాచర్ల

ప్రజల ఆరోగ్య సంరరక్షణలో డాక్టర్లు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కన్వీనర్ సిహెచ్ మధుబాబు అన్నారు.మండల పరిధిలోని తాళ్ళపల్లి పిహెచ్‌సిలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి సిహెచ్ మధుబాబు మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడైనా గర్భస్థ శిశువుల మరణానికి కారకులు అయితే వారు శిక్షార్హులని వివరించారు. గ్రామాలలో గర్భస్థ శిశువుల సంరక్షణ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు, సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగం, పౌరుల హక్కుల గురించి తెలుసుకోవాలని, వాటికి భంగం వాటిల్లితే న్యాయస్థానం ద్వారా రక్షణ పొందాలని సూచించారు. ఈ నెల 12న స్థానిక కోర్టు ఆవరణలో జరిగే లోక్ అదాలత్‌ను ఇప్పటికే కోర్టులలో రాజీకి యోగ్యమైన కేసులలో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదస్సులో డాక్టర్లు చార్లెస్, డాక్టరు శివలీల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

ఫుట్‌బాల్, సెపక్‌తక్ర జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్, ప్రగతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో అండర్- 19 బాలబాలికల ఫుట్ బాల్, సెపక్ తక్రా జిల్లా జట్ల ఎంపిక స్థానిక నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. క్రీడాకారులకు క్రీడా పోటీలు నిర్వహించారు .ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన క్రీడాకారులను జిల్లా జట్టు కు ఎంపిక చేశారు. ఎంపికలను స్కూల్ గేమ్స్ గుంటూరు జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి యస్. సుధాకర్ రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్లు జి.నరసింహారావు, వై.పెద్దబ్బాయి, సిచ్ .పద్మా కర్, రావిపాటి.శ్రీనివాసరావు పరిశీలించారు.ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి అండర్ 19 స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని సుధాకర్‌రెడ్డి తెలిపారు.

కరాటేలో రెయిన్ బో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి- నరసరావుపేట

ఈ నెల 6న మంగళగిరిలో జరిగిన నేషనల్ ఇన్నో వేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ జాతీయ స్థాయి పోటీలలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట నవో దయనగర్ లోని రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 3వ తరగతి విద్యార్థి అభిలాష్ నాయుడు జాతీయ స్థాయిలో 3వ స్థానం సాధించాడని స్కూల్ డైరెక్టర్ షేక్ బషీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో అభిలాష్ కు 3వ బహుమతి రావడం పాఠశాలకు గర్వకారణమన్నారు. పిన్న వయసులో చదువుల్లో,ఆటల్లో ప్రతిభ చాటిన అభిలాషకు తల్లిదండ్రులకు, కోచ్ కు అభి నందనలు తెలిపారు. తమ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఆట పాట లకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన అభిలాష నాయుడు ను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ అభినందించారు.

అభిలాషను అభినందిస్తున్న జేసీ శ్యాం ప్రసాద్

క్రీడల్లో గిరిజన గురుకులం విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - కారెంపూడి

మాచర్ల నియోజకవర్గ క్రీడా పోటీలలో మండలంలోని గిరిజన గురుకుల పాఠశాల బాలురకు చెందిన విద్యార్థులు పతకాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి.వేణు గోపాలరావు తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన క్రీడాకారుల అభినందన సభలో ఆయన మాట్లాడుతూ అండర్-14 విభాగంలోని కోకో పోటీలలో ఎం.రాజశేఖర్ ఆర్. అంజి, కె.ప్రసాద్, 200 మీటర్లలో కె.శివప్రసాద్,400 మీటర్లలో ఆర్. వాగ్య, డిస్కలో ఆర్.ఈశ్వర్ నాయక్, అండర్ -17 విభాగంలో కోకో పోటీలలో వి.హనుమ నాయక్, షాట్ పుట్‌లో జె.బాలాజినాయక్, 200 మీటర్లలో బి.చరణ్‌నాయక్, నవీన్ నాయక్, బాలస్వామినాయక్‌లు విజయం సాధించినట్లు వివరించారు. క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఫ్రాంక్లిన్, హెచ్ డబ్ల్యుఓ అనిల్,ఉపాధ్యాయులు అభినందించారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం నేడు సమావేశం

ప్రజాశక్తి -అమరావతి

కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించు ఎస్సి,ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ విషయమై స్థానిక తల్లం బ్రహ్మయ్య స్మారక భవనంలో సమావేశం జరగనున్నట్లు ప్రజా సంఘల నాయకులు సూరిబాబు తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి గ్రామం నుండి ఎస్సి, ఎస్టిలు రావాలని విజ్ఞప్తి చేశారు. సూరిబాబు మాట్లాడుతూ దళిత, గిరిజనులు అగ్రకులాల అణిచివేతకు గురవడం, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్న తీరుపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఎస్సి, ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ కాకపోవడంతో దళిత యువత నిరుద్యోగులుగా ఉన్నారని, పనుల కోసం వలసలు వెళ్లే పరిస్థితి నెల కొందని అన్నారు. దళిత, గిరిజన సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ గురించి ఈ సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. రాజకీయాలకతీతంగా ఎస్సి,ఎస్టిలు ఈ సమావేశానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారెఉ. మండల నూతన కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే సమావేశానికి ఎస్సి,ఎస్టి యువత పాల్గొ నాలని కోరారు.

అమరావతిలో వరాహాల స్వైర విహారం

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి, ధరణికోట రహదారుల్లో, కాలనీల్లో పందులు స్వైరవిహా రం చేస్తున్నాయి. ప్రధానంగా కాలనీ ల్లోని మురుగు కాలువలను, చెత్తకుప్పలను వాటి స్థావరాలుగా చేసుకున్నాయి. నివాసాల మధ్య పందులు తిరుగుతుండటంతో కాలనీవాసులు ఇబ్బంది పడు తున్నారు. దోమలు, పందుల బెడద, సీజ నల్ వ్యాధులు ప్రబలే అవకాశముండ టంతో వారు భయాం దోళనలు చెందు తున్నారు. దోమల నివారణకు, పందులు రహ దారుల్లో, ఇళ్ల మధ్య తిరగకుండా ఉం డేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు తెలియ జేసినప్పటికి ప్రయోజనం లేదని ప్రజలు అన్నారు. మురుగు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లా లని, పందులు స్వైర విహారం లేకుండా తగు చర్యలు చేప ట్టాలని కాలనీ వాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పూడి తీయకుండా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తుండటంతో కొద్దిపాటి వర్షానికే జైల్ సింగ్ కాలనీ బురదమయమైపోతుంది. కాలనీలో దుర్గంధం వెదజల్లుతోంది. శ్రీఅమరేశ్వర దేవస్థానం, గౌతమ్ బుద్ధ స్థూపం, ప్రభుత్వ కార్యాలయాలు, హోటల్స్, స్వీట్ల బండ్ల వద్ద, డంపింగ్ యార్డు వద్ద అధిక సం ఖ్యలు పందులు సం చరిస్తుండటం ప్రజ లకు ఇబ్బందికరంగా ఉండటం గమనార్హం. కాలువల్లో మురుగు తొలగించాలని, బ్లీచింగ్ చల్లి దోమల వ్యాప్తిని అరికట్టాలని. పందుల పెంపకం దారులకు నోటీసులు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అధిక వర్షాలకు సోయా చిక్కుడు పొలాలకు తీవ్ర నష్టం

- 700 ఎకరాల సాగులో సగానికి పైగా దెబ్బతిన్న పంట
- నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం డిమాండ్

రైతు పున్నారావు చేలో దెబ్బతిన్న సాయా చిక్కుడు పొలాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

పూర్తిగా దెబ్బ తిన్న సాయా చిక్కుడు పంటను కలియ దున్నుతున్న రైతు

ప్రజాశక్తి, పెదనందిపాడు

అధిక వర్షాలు, వరదలతో సోయా చిక్కుడు పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని , పంట పూర్తిగా దెబ్బతిందని రైతు సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సోయా చిక్కుడు పొలాలను రైతు సంఘం ఆధ్వర్యంలో ఆయన పరిశీలించి మాట్లాడారు. సోయా చిక్కుడు పంటకు రైతులు ఇప్పటి వరకు ఎకరానికి కౌలుతో కలిపి రూ.45 వేలు ఖర్చు చేశారని, పూర్తిగా దెబ్బతిన్న పొలాలలో పెట్టుబడి 100 శాతం నష్టపోయారని తెలిపారు. అధిక వర్షాలు వల్ల వచ్చిన వరదలు 15 రోజులకు పైగా పొలాలలోనే నిల్వ ఉండటం వలన పూత, పిందె, కాయలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. మండలంలో 700 ఎకరాలకు పైగా సోయా చిక్కుడు సాగు చేశారని సగానికి పైగా పంట 60 శాతం వరకు దెబ్బతిందని, 30 శాతం పంట పూర్తిగా పాడైనపోయిందన్నారు. కాలవలు, వాగులలో ఎండాకాలంలోనే పూడికతీత, తూటాకు, పిచ్చి మొక్కల నిర్మూలన చేపట్టకపోవడం వలన, నీటిపారుదల సరిగా లేక పొలాలు మునిగిపోయాయని తెలిపారు. పండిన కొద్ది పంటకైనా ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.4300 మాత్రమే ఉందని, మద్దతు ధరను క్వింటాకు రూ.8వేలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. మండల వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్రాల అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి నష్టపరిహారం రైతులకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చుక్క యానాదులు, దొప్పలపూడి రమేష్ బాబు, కొత్త వెంకటశివరావు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విసి రాజశేఖర్ తదితరులు

చిత్రకళా ప్రదర్శన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎఎన్‌యు

ఈనెల 9,10,11 తేదీల్లో చిత్ర కళా ప్రదర్శనలను నాగార్జున యూనివర్సిటీ కళాశాల అనుబంధ ఫైన్‌ఆర్ట్స్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఈ. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఫైన్‌ఆర్ట్స్ విభాగం విద్యార్థుల కోర్సు శిక్షణలో భాగంగా చిత్రీకరించిన వివిధ చిత్రాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ చిత్రకళ ప్రదర్శనను వర్సిటీ విసి పి.రాజశేఖర్ ప్రారంభించనున్నారని చెప్పారు. మూడు రోజులపాటు జరిగే ప్రదర్శనను అందరూ వీక్షించడానికి అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శనకు సంబంధించిన గోడ పత్రికను సోమవారం విసి పి. రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి. కరుణ, అధ్యాపకులు శ్రీనివాస్, శేఖర్ బాబు, దేవకాంత్, నిరూపమ పాల్గొన్నారు.

క్షౌర వృత్తి రంగంలోకి బడా కంపెనీలను వ్యతిరేకించాలి

ప్రజాశక్తి- మంగళగిరి

క్షౌర వృత్తి రంగంలోకి బడా కంపెనీలు రిలయన్స్ అంబానీలను వ్యతిరేకించాలని క్షౌరవృత్తి దారుల సంఘం మంగళగిరి డివిజన్ కార్యదర్శి ఎ.చలపతిరావు, జి సాంబశివరావు, నాగబాబులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బార్బర్ షాపుల్లోకి రిలయన్స్ కంపెనీ రావడం వలన ఆ షాపుల్లో పనిచేసే వృత్తిదారులంతా పని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికే పెద్ద పెద్ద నగరాల్లో పనులు కోల్పోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. బడా కంపెనీ పెట్టె షాపుల్లోకి కూలీలుగా పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ధాన్యాన్ని కళ్లాల్లోనే కొనాలి : రైతు సంఘం

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్

ప్రజాశక్తి - దుగ్గిరాల

రాబోయే ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కల్లాల్లోనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకర్ కోరారు. స్థానిక టర్మరిక్ మర్చంట్ అసోసియేషన్ హాలులో సోమవారం రైతు సంఘం నాయకులు వల్లభనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని గతంలో రైతు సంఘాలు కోరినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన విమర్శించారు రైతులు కింటా రూ.1100 అమ్ముకున్నారని ప్రస్తుతం రూ.2200 పలుకుతుందని దీనివలన ఎకరానికి రూ.35వేల నుండి రూ.40వేలు రైతులు నష్టపోయారని అన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ లో ప్రభుత్వం తక్షణం మేల్కొని రెండు మూడు వారాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. గోతాలు ట్రాన్స్పోర్ట్ ఖర్చు కూలీ ఖర్చు ప్రభుత్వమే భరాయించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ధాన్యం సాధారణ రకం 2040 ఏ గ్రేడ్‌ను రూ. 2,060 లకు కొనుగోలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జె.బాల రాజు, యార్లగడ్డ బ్రహ్మేశ్వర రావు, సిపిఐ నాయకులు యార్లగడ్డ శివయ్య, సిపిఎంఎల్ నాయకులు లోకం భాస్కరరావు, టిడిపినాయకులు మద్దుకూరి శ్రీనివాసరావు , సిపిఎం నాయకులు నడికుదురు భీమరపు అమ్మిరెడ్డి, కొండూరు కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాంగ్ టా పోటీల్లో పొన్నూరు విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్ పిడి థామస్, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

విశాఖపట్నంలో ఆదివారం జరిగిన రెండోవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తాంగ్ టా ఛాంపియన్ షిప్ -2022 క్రీడా పోటీల్లో పొన్నూరు సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచి పది పతకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ పీడి. థామస్ తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన విజయోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ 6 బంగారు పతకాలు, 2రజత, 2 కాంస్య పతకాలు సాధించారని అన్నారు. ఈ పోటీల్లో బంగారు, రజత పతకాలు సాధించిన విజేతలు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. గుంటూరు జిల్లా నుండి పోటీల్లో పాల్గొన్న తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణించి గుంటూరు జిల్లా పేరు ప్రతిష్టలు రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేశారని సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు రుద్రపాటి అర్జునరావు మాట్లాడుతూ .ఈ క్రీడ నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ కోసమే కాకుండా ఇతరుల రక్షణ కోసం ఉపయోగపడుతుందన్నారు .పాఠశాల కో-ఆర్డినేటర్ ఆల్బిన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఖేలో ఇండియా తాంగ్ టా క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చున్నారు. ప్రభుత్వ ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులు ఎల్.వివేక్ రాజు, సాయి చరణ్, లియాకత్, అభిషేక్, పద్మారావు, గణేష్,ఠాగూర్, జస్వంత్, అవినాష్,సులేమాన్ దానిష్ లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ బాబు,రాజేంద్ర ప్రసాద్, శుబ్రమణ్యం, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలోత్సవం కార్యాలయం నేడు ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి

మంగళగిరి- తాడేపల్లి బాలోత్సవం కార్యాలయం తాడేపల్లి పట్టణంలోని మెయిన్‌రోడ్డు మున్సిపల్ కార్యాలయం సమీపంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని అధ్యక్షులు,నిర్మల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వివి.ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి,అసిస్టెంట్ ప్రొఫెసర్ కెఎల్ యూనివర్సిటీ కె.శ్రీపతిరాయ్, సీనియర్ జర్నలిస్ట్ తాడేపల్లి గాదె సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 6,7 తేదీల్లో కెఎల్.యూనివర్సిటీ ప్రాంగణంలో బాలోత్సవం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే తాడేపల్లి, తాడేపల్లి రూరల్, మంగళగిరి, మంగళగిరి రూరల్, దుగ్గిరాల, రాజధాని తుళ్ళూరు మండలాలకు సంబంధించి 168 పాఠశాలలకు బాలోత్సవానికి సంబంధించిన బ్రోచర్‌లు అందజేశామన్నారు. నేడు జరిగే కార్యాలయం ప్రారంభోత్సవానికి అందరూ ఆహ్వానితులేనని నిర్వహణ కమిటీ తెలిపింది.

కాల్వను పరిశీలిస్తున్న సాంబిరెడ్డి తదితరులు

కాలకవల్లో తక్షణమే పూడిక తీయాలి

ప్రజాశక్తి తెనాలి

మండల గ్రామాలలో కాల్వలలో పూడికతీత పనులు తక్షణమే చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివసాంబిరెడ్డి డిమాండ్ చేశారు. రూరల్ గ్రామాలైన అంగలకుదురు, గుడివాడ, కంచర్లపాలెం, నందివెలుగు, తేలప్రోలు గ్రామాల్లో పర్యటించిన రైతు సంఘం ప్రతినిధి బృందం డిఆర్‌పిసి డ్రెయిన్లు పరిశీలించింది. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ మరో 15 ,20 రోజులలో వరి పొలాలు కోతకి వస్తున్న నేపథ్యంలో పొలాల్లో నీటిని బయటకు పంపే అవకాశం ఉండాలన్నారు. రబీలో విత్తనాలు చల్లేందుకు రైతులు సిద్ధమవుతున్న నేపథ్యంలో డ్రెయిన్ల సమస్యను అధికారులు పరిష్కరించాలని అన్నారు. సమస్య తీవ్రతను గుర్తించి ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు సాంబశివరావు, బాబురావు,రాజు, జోజప్ప, రోశయ్య పాల్గొన్నారు

10వ తేదీ నుండి అండర్-19 ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వివిధ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపికలు ఈనెల10, 11, 12వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు 2004 జనవరి 1తర్వాత పుట్టిన వారు, తమ పదవ తరగతి మార్క్స్ మెమోరాండం, ఆధార్ కార్డులతో ఉదయం 8 గంటలకల్లా సంబంధిత కేంద్రాలలో హాజరుకావాలని సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు.10వ తేదీ స్థానిక గుంటూరు ప్రభుత్వ బాలికల కళాశాలలో టేబుల్ టెన్నిస్, రైఫిల్ షూటింగ్, టెన్ని కాయిట్, బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో రైఫిల్ షూటింగ్ జరుగుతాయని, 11వ తేదీ వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో క్రికెట్, బాస్కెట్‌బాల్ ఎంపికలు, 12వ తేదీ అమరావతి ధరణికోట చరితారెడ్డి డిఫెన్స్ అకాడమీలో జిమ్నాసిజం, బాక్సింగ్ ఎంపికలు జరుగుతాయని సుధాకర్ రెడ్డి వెల్లడించారు. క్రీడాకారులు ఎంపిక ప్రక్రియకు సంబంధిత సర్టిఫికేట్స్‌తో తప్పనిసరిగాహాజరు కావాలని ఆయన కోరారు.

మహిళలకు నాబార్డు శిక్షణ

ప్రజాశక్తి - నూజెండ్ల : స్థానిక రైతు భరోసా కేంద్రంలో నాబార్డ్ సహకారంతో నూజెండ్ల పరిసర గ్రామాల్లోని 30 మంది ఎస్‌హెచ్ మహిళలకు బ్యూటిషియన్ స్కిల్ ట్రైనింగ్‌ను సోమవారం ప్రారంభించారు. నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్. భగవాన్ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌కె జిలాని హాజరై మాట్లాడారు. గ్రామీణా ప్రాంతాలలోని మహి ళలకు ఆదాయం పొందేలా చేయడమే ఈ ట్రైనింగ్ ఉద్దేశమన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్, స్టయిఫండ్ కింద ఒక్కొక్కరికి రు.750 ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత బ్యాంకు ద్వారా వారికి రుణం ఇప్పిస్తామన్నారు. సమావేశానికి సీనియర్ అసిస్టెం ట్ సత్యనారాయణ, రిసోర్స్ పర్సన్ ఝాన్సీ, నేచురల్ హె ల్త్ కేర్ సొసైటీ సిబ్బంది బి.హంకునాయక్ హాజరయ్యారు.

చాగంటివారిపాలెంలో ఇంటింటికీ వైద్యం

ప్రజాశక్తి - ముప్పాళ్ల

మండలంలోని చాగంటివారిపాలెంలో ఇంటింటా కుటుంబ వైద్యసేవల కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎంపిపి పద్మారామలింగారెడ్డి, సర్పంచ్ గాయత్రీ లక్ష్మణ్ ప్రారంభించారు. డాక్టర్లు జయ ప్రవీణ్, సూర్యప్రకాష్‌లు ఇంటింటికి తిరిగి 65 మందికి వైద్య సేవలందించారు.

సబ్‌ప్లాన్ చట్టం బలోపేతం కోసం మంత్రికి వినతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ చట్టాన్ని మరింత బలోపేతం చేయాలని, వారు ఆర్థికాభివృద్ధి చెందేలా కృషి చేయాలని దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ ఉమ్మడి గుంటూరు జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప కోరారు. ఈ మేరకు మంత్రి అంబటి రాంబాబును కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. కాల పరిమితిని తొలగించి సబ్ ప్లాన్ చట్టాన్ని మరింత శక్తి మంతంగా పనిచేసేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. .

ఫ్లెక్సీలు చింపినవారిపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలను చించివేసిన వైసిపి అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద కూర పాడు మండల టిడిపి నాయకులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని పాటిబండ్లలో టిడిపి ఫ్లెక్సీలను వారు చింపివేసినట్లు ఆరోపించారు. ఈ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టండి

వినుకొండ - ప్రజాశక్తి

కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం తెస్తున్న చట్టాలను తిప్పికొట్టలాని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె.హనుమంతరెడ్డి అన్నారు. డిసెంబర్ 18,19 తేదీలలో వినుకొండలో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభల కరపత్రాలను సోమవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎం.తిరుమలలక్ష్మీ అధ్యక్షత వహించారు. హనుమంతరెడ్డి మాట్లాడుతూ సిఐటియు జిల్లా మహాసభలను విజయ వంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎ.ఆంజనేయులు, బొంకూరి వెంకటేశ్వర్లు, జె.నాగేంద్రుడు, షేక్ రంజాన్ బి, నాసర్ బి, ప్రసన్న, బుజ్జి పాల్గొన్నారు.

హక్కుల సాధనకు, సమస్యలు పరిష్కారానికి

ఐక్య పోరాటాలే శరణ్యం

సమావేశంలో మాట్లాడుతున్న శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి

ప్రజాశక్తి- నరసరావుపేట

హక్కుల సాధనకు,సమస్యలు పరిష్కారానికి ఐక్య పోరా టాలే శరణ్యమని శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ డి.శివ కుమారి పిలుపు నిచ్చారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావు పేట కోటప్పకొండ రోడ్డు లోని సిఐటియు కార్యాలయంలో సోమ వారం అంగన్వాడీ నరసరావుపేట ప్రాజెక్టు మహాసభ జరిగింది. ఈ మహాసభలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నరస రావుపేట ప్రాజెక్టు నూతన కమిటీని ఏక గీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మాతంగి కవిత, ఉపాధ్యక్షురాలిగా ఎం.సుల్తానాలను ఎన్నుకోగా, ప్రధాన కార్య దర్శిగా బి. నిర్మల, సహాయ కార్యదర్శిగా సిహెచ్ ధన లక్ష్మి, కోశాధికారిగా మాధవి, మరో 24 మంది కమిటీ సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన మహాసభకు నూతన అధ్యక్షురాలు కవిత అధ్యక్షత వహించారు. శివకుమారి మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్ధం కోసం చిన్న పిల్లల రక్షణ కోసం ఏర్పాటు చేసిన అంగన్వాడీ స్కీమ్ లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అంగన్వాడీ కేంద్రాలలో చిన్న గ్రుడ్లు ఇస్తున్నారని పోషణ లేమితో దేశవ్యాప్తంగా మాతాశిశు మరణాలు పెరిగాయని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు,పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గర్భిణులు,బాలింతలు, శిశువులకు పోషకాహారం అందజేస్తూ ఆరోగ్య పరిస్థితి నివేదిస్తూ వైద్యులకు నివేదిస్తూ కీలకంగా వ్యవహరిస్తున్న అంగన్వాడీలకు ప్రభుత్వం సరైన వేతనాలు ఇవ్వాలన్నారు.అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, సరైన పోషకాహారం పంపిణీ చేయాలని సూచించారు. గుజరాత్ రాష్ట్రంలో అంగన్వాడీలు పదిహేనేళ్ల ఐక్య పోరాటం ద్వారా గ్రాట్యుటీ సాధించుకున్న విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో కూడా ప్రభుత్వం గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటూరు విజయ్ కుమార్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుంటూరు మల్లీశ్వరి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

హక్కులు కాలరాసేలా కార్మిక చట్టాలు

ప్రజాశక్తి - రొంపిచర్ల

పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లుగా కుదించడం కార్మికుల హక్కులు కాలరాయడమేనని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు సిలార్ మసూద్ అన్నారు. మండల కేంద్రం రొంపిచర్ల భగత్ సింగ్ భవన్‌లో సోమవారం సిఐటియు 4వ మండల మహాసభ జరిగింది. బత్తుల బాలకోటయ్య అధ్యక్షత వహించారు. సిలార్ మసూద్ మాట్లాడుతూ కార్మికులను యజమానులకు కట్టుబానిసలుగా మార్చే పద్ధతుల్లో లేబర్ కోడ్‌లు తీసుకువచ్చిందని విమర్శించారు. డిసెంబర్ 18,19 తేదీలలో వినుకొండ పట్టణంలో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి సరికొండ వెంకటేశ్వర రాజు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించాలన్నారు.అనంతరం భ.ని.కా సం ఘం నూతన కమిటీని 13 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా గిరిరాజు లక్ష్మి, సరికొండ వెంకటేశ్వరరాజు, ఉపాధ్యక్షులుగా షేక్ ఖాదర్ మస్తాన్, సహాయ కార్యదర్శిగా షేక్ మీరా హుస్సేన్, కోశాధికారిగా బత్తుల బాలకోటయ్య లను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అనంతరం మండలంలో వివిధ రంగాల్లో భవన నిర్మాణ, అంగన్వాడి, గ్రామ సేవకులు,ఆశా,ఆటో వర్కర్స్, ముఠా కార్మికులు సమస్యలపై చేసిన పోరాటాల గురించి ప్రస్తావించారు. ఆయా పోరాటాలలో వచ్చిన ఫలితాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామరావు భవన నిర్మాణ కార్మికులు అంగన్వాడీ లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంపై ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక మాలపల్లిలోని ఎంపిపి పాఠశాలలో, అమరావతి-1 అంగన్వాడి సెంటర్‌లో ఎంపిపి మేకల హనుమంత రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్న భోజన సమయంలో మండల పరిషత్ పాఠశాలలో జగనన్న గోరుముద్ద అమలు తీరును, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిం చారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకులు ఒక్కరే ఉండటం గమనించారు గైర్హాజరైన మధ్యాహ్న భోజన సహాయకురాలు గురించి ఫిర్యాదు చేశారు. ఐదో తరగతి విద్యార్థులు సరిగ్గా పేర్లు కూడా రాయలేక పోవటం గమనించిన ఎంపిపి, సరైన విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అమరావతి-1 అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్ పరిసరాల్లో పరిశుభ్రత సరిగ్గా అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం, కందిపప్పు, పాలు, కోడిగుడ్లు నిల్వలలో తేడాలు ఉన్నందున ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేశారు. రెండేళ్ళ నుంచి నుండి విద్యుత్ సౌకర్యం లేకుండానే అంగన్వాడి సెంటర్ ను నడుపుతున్నందున నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం కరెంటు సౌకర్యం ఉన్న చోటుకు అంగన్వాడి సెంటర్ ను మార్చాలని ఆదేశించారు.

100 మందికి రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

సన్నేగంటి హనుమాయమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు ఎల్ఐసి కోటేశ్వరరావు, లక్ష్మీ దంపతులు స్థానిక ఎన్నెస్పీ కాలనీలోని సాయిబాబా గుడి వద్ద సుమారు 100 మంది పేదలకు అన్నదానం చేసి, రగ్గులు పంపిణీ చేశారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ, తన సంపాదనలో కొంత భాగమైన పేదలకు ఇవ్వాలన్న సంకల్పంతో తన తల్లి హనుమాయమ్మ పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొంకూరు వెంకటేశ్వర్లు, సాయిబాబా గుడి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు హాస్పటల్‌కు ట్రేడ్ మార్క్

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

పట్టణంలోని పల్నాడు హాస్పటల్‌కు ట్రేడ్ మార్క్ వచ్చినట్లు పల్నాడు హాస్పటల్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ అండ్ హెల్త్ కేర్ సర్వీసెస్‌కు సంబంధించి గవ ర్నమెంట్ ఆఫ్ ఇండి ట్రేడ్ మార్క్ రిజిస్ట్రేషన్ నుంచి ఈ హాస్ప టల్‌కు ట్రేడ్ మార్క్ లభించినట్లు చెప్పారు. ఈ మేరకు ఉత్త ర్వులు అందినట్లు తెలిపారు. మెడికల్, హెల్త్ కేర్ సర్వీసెస్‌లో ఎవరైనా పల్నాడు పేరును వినియోగించరాదని, అలా ఎవ రైనా ఉపయోగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

టిడిపి సీనియర్ నాయకులు దర్శి సురేష్‌కు వైవి నివాళి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు

సత్తెనపల్లి టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర ఎస్సి సెల్ మాజీ కార్యదర్శిదర్శి సురేష్ సోమవారం తెల్లవారుజామున అకాల మరణం చెందారు. స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు, కుటుంబసభ్యులు ద్వారా ఈ సమాచారం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు వైవి ఆంజనేయులు, సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యు లను పరా మర్శించారు. అత్యవసర ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అంద జేశారు. వైవి ఆంజనేయులు మాట్లాడుతూ దర్శి సురేష్ అకాలమరణం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. తెలుగుదేశం పార్టీలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించే వారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్, కౌన్సిలర్ కటకం రామ కృష్ణ, ముప్పాళ్ళ మాజీ ఎంపిపి పచ్చల నాగేశ్వర రావు తదితరుల నివాళులర్పించారు.

సీనియర్ పాత్రికేయుడు రాంజీ నాయక్‌కు నివాళి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రెస్ క్లబ్ అఫ్ చిలకలూరిపేట ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు బి. రాంజీ నాయక్(43) అనారోగ్యంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని క్లబ్ అధ్యక్షులు పిట్టల శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు ఎన్.వి.ఎస్.ప్రసాద్, జాగు బ్రహ్మయ్య, శ్రీను నాయక్ సందర్శించి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబానికి రూ.5 వేలు అందించారు.

రోటరీ క్లబ్ జిల్లా సమన్వయకర్తకు పురస్కారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన రోటరీ క్లబ్ జిల్లా సమన్వయకర్త బెల్లంకొండ నాగసాయి ప్రసాద్ సేవా మిత్ర పురస్కారం అందుకున్నారు. మచిలీపట్నంలో వాణి మాస పత్రిక వార్షిక పురస్కారాల కమిటీ ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది. బెల్ ఎంప్లాయిస్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని నాగసాయి ప్రసాద్ అందుకున్నారు. 'సేవా మిత్ర' పురస్కారాన్ని పత్రికా సంపాదకులు పి.సత్యనారాయణ, మచిలీపట్నం దిశా డి.ఎస్.పి రాజీవ్ కుమార్, ఆర్డీవో ఐ.కిషోర్ లు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు రోటరీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొడక్షన్ ఫోరం సభ్యులు, ఉపాధ్యాయ మిత్రులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో కావ్యశ్రీ రాగిణికి ద్వితీయ స్థానం

ప్రజాశక్తి-తెనాలి

వ్యాసరచన పోటీల్లో స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని వై.కావ్యశ్రీ రాగిణి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల్లో సోమవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కావ్యశ్రీ రాగిణిని మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళీకాంత్ అభినందించారు. కావ్యశ్రీ పాఠశాల్లో పదో తరగతి చదువుతోందని, శ్రీ సత్యసాయి విద్యావిభాగం వారు రాష్ట్ర స్థాయిలో 'మమకారాల పెన్నిది మాతృమూర్తి' అన్న అంశంపై గుంటూరులో ఆదివారం వ్యాసరచన పోటీలను నిర్వహించిందన్నారు. దాదాపు 4వేల మంది విద్యార్థులు జిల్లాస్థాయిలో పోటీపడగా, కావ్యశ్రీ రాగిణి ద్వితీయ స్థానం సాధించడం పాఠశాలకే గర్వకారణంగా చెప్పారు. సమితి జిల్లా అధ్యక్షులు కోవెలమూడి నారాయణరావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా పర్యవేక్షకుడు బి.వెంకట్రావ్ అందజేసిన సర్టిఫికేట్, ప్రశంసాపత్రాలను విద్యార్థినికి అందజేశామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంగళగిరి ఎంఇఒగా సత్యనారాయణ

ఎంఈఓ జి.సత్యనారాయణ

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి మండల విద్యాశాఖ అధికారిగా జి.సత్యనారాయణ సోమవారం బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన ప్రకాశం జిల్లా దర్శిలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం మంగళగిరి ఎంఈఓగా తొలి పోస్టింగ్‌లో వచ్చారు. ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణకు పలువురు కలిసి పూల బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో తనిఖీలు నిర్వహించి గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

రైతు పక్షపాతి ఎన్‌జి రంగా

ప్రజాశక్తి-తాడికొండ

రైతు పక్షపాతి, నిరాడంబరుడు రైతు కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయ వ్యక్తి ఆచార్య ఎన్.జి.రంగా అని ఆచార్య ఎన్‌జి రంగా విశ్వ విద్యాలయ ఉప కులపతి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు సోమవారం ఎన్‌జి రంగా 122వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ ఆయన పేరు ఉన్న విశ్వ విద్యాల యంలో సిబ్బంది మరింతగా కృషిచేసి విశ్వ విద్యాలయాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. గౌరవపాలకవర్గ సభ్యులు డా. జె లక్ష్మ మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వాన్ని , సామాజిక సేవను అందరూ అలవరచ కోవాలని కోరారు. కార్యక్రమంలో పరిశోధన, విస్తరణ సంచాలకులు డా.ఎళ్ళ ప్రశాంతి, వ్యవసాయం ఇంజినీరింగ్ ఫఠాధిపతి డా.ఎ. మణి, డా.సి. హెచ్ చిరంజీవి, పరీక్షల నియంత్రణాధికారి డా. పి. సుధాకర్, విశ్వవిద్యాలయ కంట్రోలర్ డా.ఎవి.రమణ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్స్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

రోబోటిక్స్ అవసరం పెరుగుతున్న క్రమంలో విద్యార్థులు వాటిపై అవగాహన పెంపొందించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపాల్ పి.సిద్దయ్య తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ, ట్రిపుల్ఇ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ విద్యార్థులకు సోమవారం ఇండస్ట్రియల్ రోబోటిక్స్ పై ఏపీఎస్ఎస్ డిసి, ఎ ఆర్ సిల సహకారంతో ఒక రోజు వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఇంజనీరింగ్ కళాశాల డీన్ శ్రీనివాసరెడ్డి, విభాగాధిపతి గోపికష్ణ, భవనం నాగ కిషోర్ పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు కేటాయించాలని తెనాలిలో ఆందోళన

అధికారులతో మాట్లాడుతున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

ప్రజాశక్తి-తెనాలి

టిడ్కో గృహాలు లబ్దిదారులకు కేటాయించాలని, టిడ్కోసముదాయంలో చేసిన అభివృద్ధి ఎమిటో చెప్పాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుటు బైటాయించి ఆందోళన చేపట్టారు. కార్యాలయంలోకి అధికారుల రాకపోకలను సైతం నిలువరించారు. పోలీసులు సంప్రదింపులు జరిపి, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావుతో చర్చలు జరిపారు. టిట్కోగృహ సముదాయానికి రోడ్ల నిర్మాణం జరగలేదని, ముందు చెప్పిన విదంగా కమ్యూనిటీ హాలు, అర్బన్ హెల్త్ సెంటర్, స్కూల్ నిర్మాణ జరగాల్సి ఉండగా అవేమి పట్టించుకోలేదని వివరించారు. ఎప్పటిలోగా లబ్దిదారులకు గృహాలు కేటాయిస్తారని ప్రశ్నించారు. సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి, త్వరలోనే గృహాల కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకంటామని కమిషనర్ చెప్పటంతో ఆందోళ విరమించారు. కార్యక్రమంలో నాయకులు అన్నాబత్తుని జయలక్ష్మి, టి.హరిప్రసాద్, మహ్మద్ ఖుద్దూస్. జె.మహేష్, అశోకవర్ధన్, వంగా సాంబిరెడ్డి, కె.కనకరాంబాబు, కె.ఏడుకొండలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

సభలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పని దినాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు అన్నారు. సోమవారం ఎంపీఎంసీ పరిధిలోని గుండిమెడలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల మహాసభ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బత్తుల సంసోను అధ్యక్షతన జరిగింది. సభలో ఈమని అప్పారావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు వ్యవసాయ పని దినాలు తగ్గిపోయి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పేదలకు ఇచ్చినటువంటి అసైన్డ్ భూములను, అబివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకోవడం అన్యాయమని ఆయన విమర్శించారు. అదే విధంగా నిత్యావసర వస్తువులు ధరలు అదుపుచేసి, ధరలు తగ్గించాలన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, బత్తుల సంసోనును వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభలో ఏపి రైతు సంఘం మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, కెవిఎస్ గ్రామ నాయకులు నాగ పోగు విజయరాజు, వ్యవసాయ కార్మికులు మేడికొండ స్వర్ణకుమారి,విమల,మరియమ్మదీనమ్మ, శ్రీరాములు, నతానియేలు,అజయ్, రాంబాబు పాల్గొన్నారు.

నంది పాఠశాలకు యునెస్కో బృందం

నంది పాఠశాల విద్యార్థులతో యునెస్కో బృందం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్:

యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు వారి ఆధ్వర్యంలో పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, నంది పాఠశాలలో యునెస్కో బృందం సోమవారం సందర్శించి విద్యార్థులతో సమావేశమయ్యారు. సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా పాఠశాల విద్యార్థులతో యునెస్కో ఆశయాల గురించి ఆల్ ఇండియా యునెస్కో క్లబ్ ఉపాధ్యక్షులు డాక్టర్ నాగేంద్రనాథ్ మిశ్రా(ఒడిస్సా), దీప్తి శర్మ ప్రిన్సిపాల్ ప్రజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ (జేవార్), సత్య ప్రకాష్ సింగ్ కోశాధికారి సియుసిఏఐ, ఆర్. పరమేశ్వరరావు యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు, రీజినల్ కోఆర్డినేటర్ యునెస్కో క్లబ్ ఆఫ్ సౌత్ ఇండియా వారు వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడారు. యునెస్కో ప్రపంచ శాంతి కొరకు కృషి చేస్తుందని తెలిపారు, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ విద్యానికేతన్‌ను స్థాపించి విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని, వారి బాటలోనే యునెస్కో పనిచేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సభ్యులు బండి చిన్నపున్నయ్య, నర్రా వీరయ్య, ప్రిన్సిపాల్ జి వీరరాఘవయ్య, నంది పాఠశాల ప్రిన్సిపాల్ జి. వీరనారాయణ. నర్రా వీరయ్య. బండి చిన్న పున్నయ్య. పోపూరి లక్ష్మీనారాయణ. కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

క్రీడాకారులను అభినందిస్తున్న డైరెక్టర్ డాక్టర్ జయ కుమార్

ప్రజాశక్తి- మేడికొండూరు

క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ప్రతి క్రీడాకారుడు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఇంటెల్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పేరేచర్ల ఇంటెల్ హైస్కూల్ క్రీడాకారులు ఈనెల 5వ తేదీన విశాఖపట్నంలో జరిగిన అండర్ 14 కరాటే పోటీల్లో ఇంటెల్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె జయకుమార్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు లక్ష్యం దిశగా రాణించాలని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కరాటే పోటీలలో జరిగిన తాంగ్ - టా (కరాటే)పోటీలలో ఇంటల్ హై స్కూల్ క్రీడాకారులు విజయం సాధించి అండర్ -14 వివిధ వైట్ కాటగిరిలలో 9 మందికిగాను 6 గురు గోల్డ్ మెడల్,ముగ్గరు సిల్వర్ మెడల్ సాధించడం గర్వకారణమని అన్నారు. సందర్భంగా క్రీడాకారులను, కోచింగ్ ఇచ్చిన పీఈటీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటెల్ స్పోర్ట్స్ ఇంచార్జ షేక్.రన్ను హుస్సేన్, కరాటే ట్రైనర్ ఇజ్రాయేలు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గార్లపాడు లో ప్రచారం నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

రైతు సదస్సు జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి- పెదనందిపాడు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని, ఈనెల 10న పెదనందిపాడులో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని సోమవారం రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో కాకుమాను మండలంలోని కొమ్మూరు, పెద్దివారిపాలెం, గార్లపాడు, కాకుమాను, కొండపాటూరు గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో కౌలు రైతు సంఘం కాకుమాను మండల కార్యదర్శి కందుల శ్రీనివాసరావు మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పొడిగింపు జరిగితే పత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, పర్చూరు మండలాలలో 50 గ్రామాలకు పైగా ప్రజలకు తాగునీరు, 50వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. దీని పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దొప్పలపూడి రమేష్ బాబు, చుక్క యానాదులు, మద్దూరి రమణ, కొత్త వెంకట శివరావు పాల్గొన్నారు.

శ్రీనివాసరావును అభినందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

కళాకారుడు శ్రీనివాసరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

శకపురుషుని శతజయంతి పేరిట మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో సోమవారం ఎన్టీఆర్ నటించిన పాండురగం మహాత్యం చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే ప్రతిరోజు ఎంపిక చేసిన కళాకారులను సత్కరిస్తున్న నేపథ్యంలో పట్టణానికి చెందిన సీనియర్ రంగస్థల కళాకారుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావును సత్కరించారు. కార్యక్రమంలో కె.రవికుమార్, కె.ఈశ్వర్, నారాయణరావు, టి.రమేష్, జి.సాయికిరణ్, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డి.భవాని, ఎం.రాఘవరావు, జగన్ ఎల్‌లక్ష్మణరావు, జి.ప్రసాద్, కె.శ్రీనివాసరావు, డి.భాస్కర్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్

మైకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వస్త్రాలు బహూకరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పేద వర్గాలను ఆదుకునేందుకు మైకా మినిస్ట్రీస్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ పాముల ఐజయ్య వర్ధంతి సందర్భంగా ఆయన స్వగృహంలో సంస్థ తరపున నిర్వహించిన సంస్మరణ సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దైవసేవకులకు, మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలను బహూకరించారు. బిషప్ కె.సుదీర్‌కుమార్, బిషప్ పినపాటి జాన్‌పాల్, సురేష్‌కుమార్, రవికుమారి, బి.సంజీవరావు, హెూసన్నా సాల్మన్, స్టీవెన్, జంగం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 349 అర్జీలు

పరిష్కారంలో జిల్లాను ఆదర్శంగా నిలపాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలోనే పల్నాడు జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం 'స్పందన' నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన ప్రజలు 175 అర్జీలను అందించారు. వాటిని కలెక్టర్‌తోపాటు డిఆర్‌ఒ వినాయకం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంతబాబు స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత శాఖలకు బదిలీ చేశారు. పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇదిలా ఉండగా పలు అంశాలపై ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు వినతులిచ్చాయి.

భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు అన్యాయం

వైసిపి అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయాం చేసిందని, జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు అందాల్సిన రూ.4 కోట్లను వెంటనే విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్, అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు, డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో 4 నెలలు ఇసుక కొరత సృష్టించిందని, ఆ సందర్భంలో పనుల్లేక భవన నిర్మాణ కార్మికు కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ బాధలు తట్టుకోలేక 18 మంది ఆత్మహత్య చేసుకున్నారని, అయినా ఆ కుటుంబాల్లో ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదని ఆవేదన వెలిబుచ్చారు. పైగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఇతర అవసరాలకు ప్రభుత్వం వాడిందని చెప్పారు. ప్రభుత్వం ఇటువంటి చర్యలు మానుకుని కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ఇంటి నిర్మాణం చేసుకునే కుటుంబాలకు రాయితీ రుణాలు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎ.ఆంజనేయులు, ఎస్.సుబ్బారావు, సిహెచ్.శ్రీను, కె.ఆంజనేయులు, శివ, సుభాని, పి.శ్రీను, ఆర్.పురుషోత్తం, సయ్యద్ రసూల్ ఉన్నారు.

గంగా కావేరీ పత్తి విత్తనంతో నష్టం

అచ్చంపేట మండలం తాళ్ల చెరువుకు చెందిన 175 మంది రైతులు 400 ఎకరాల్లో గంగా కావేరి కంపెనీ పత్తి విత్తనాలు వేసి నష్టపోయారని, కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధిత రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు ఫిర్యాదును అందించారు. నకిలీ విత్తనాలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా తూతూ మంత్రంగా విచారణ చేసి వదిలేశారని, నకిలీ విత్తనాలపై ఇప్పటికీ నిగ్గు తేల్చలేదని చెప్పారు. దెబ్బతిన్న పొలాలను శాస్త్రవేత్తల ద్వారా పరిశీలించాలని, కంపెనీపై విచారణ చేయాలని కోరారు. రైతులకు నష్టపరిహారం ఇప్పించి కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ అంశంలో న్యాయం చేయకుంటే తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, దీక్షలు చేస్తామని ప్రకటించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం నాయకులు టి.ఆంజనేయులు, రాము, వెంకట్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

6ఎ కేసుతో సరిపెడుతున్నారు

పేదలకు అందాల్సిన ప్రజా పంపిణీ బియ్యాన్ని వైసిపి నాయకులు పందికొక్కులా బొక్కుతున్నారని, ఎఫ్‌సిఐ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ మేరకు స్పందనలో ఫిర్యాదు చేశారు. పట్టణంలోని రైస్ మిల్లులో భారీగా బియ్యం అక్రమ నిల్వలను, అక్రమ తరలింపులను తాము అడ్డుకున్నామని, ఇప్పటికే ఆ బియ్యం మిల్లుపై రెండుసార్లు అధికారులు దాడులు చేసి కేసులు పెట్టారని చెప్పారు. అయితే భారీగా నిల్వలున్నా 6ఎ కేసుతో సరిపెడుతున్నారని, వాపిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఎస్ఆర్‌కెటి కాలనీలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, స్థానికులు జ్వరాల బారిన పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదులను హేతుబద్ధంగా పరిష్కరించాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిప్యూటీ కలెక్టర్లు లలిత, భాస్కర నాయుడు తదితరులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 174 అర్జీలు అందాయని,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులను స్వీకరించిన అధికారులు, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, డిఆర్‌డిఎ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, డిపిఒ కేశవరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బేతపూడిలో మద్యం షాపును తొలగించండి

తమ గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం షాపును ప్రజల అభియిష్టం మేరకు తక్షణమే తొలగించాలని బేతపూడి సర్పంచ్ ఆదంబి, ఉప సర్పంచ్ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు స్పందనలో అర్జీ అందచేశారు. 2015లో ప్రైవేటు వ్యక్తులు మద్యం షాపు ఏర్పాటు చేయాలని ప్రయత్నించగా గ్రామ ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించారన్నారు. మద్యం షాపు వల్ల రోజువారీ కూలీలు, యువకులు మద్యానికి బానిసలై కుటుంబాలు అస్తవ్యస్తం అవుతున్నాయన్నారు. గుండాలపాడు, మా గ్రామం మధ్య గతంలో మద్యం షాపు ఏర్పాటు చేసినప్పుడు గ్రామంలో గొడవలు జరిగాయని, కొందరు మద్యం తాగి ఇంటికి వస్తున్న సమయంలో మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. కావున మద్యం షాపులను తక్షణమే తొలగించాలని కోరారు.

ధాన్యం వ్యాపారి డబ్బులు ఎగ్గొట్టి దాడి..

చేబ్రోలుకు చెందిన గమ్మినేని రామారావు అనే ధాన్యం వ్యాపారి తమ వద్ద ధాన్యం కొని డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని, అదేమని అడిగితే కులం పేరుతో తిట్టి, భౌతిక దాడికి పాల్పడ్డారని కాకుమాను మండలం రేటూరుకు చెందిన నాగేశ్వరరావు, అతని కుటుంబ సభ్యులు స్పందనలో అర్జీ అందజేశారు. తాను 450 బస్తాలు విక్రయించానని, ఇతర రైతులు నక్క వెంకటరమణ, పోలాసం సుబ్బారావు, కలవకొల్లు నాగేశ్వరరావు, బలగం సుబ్బారావు, గోపాపురం సాయి, ఇస్సాకు తదితరులం 2360 బస్తాలు విక్రయించామని తెలిపారు. నెల రోజుల్లో డబ్బులు ఇస్తానని చెప్పి ధాన్యం తీసుకున్నాడని, రెండేళ్లయినా ఇవ్వలేదని వాపోయారు. తాను, తన కుటుంబ సభ్యులు, రైతులం కలిసి వ్యాపారి ఇంటికి వెళ్లి డబ్బులు అడగ్గా, కులం పేరుతో దూషించి, చేయి చేసుకున్నాడని, తన భార్యపైనా దాడి చేశారని అన్నారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, తెనాలి డిఎస్‌పి ఆదేశాలతోనే చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేశారని చెప్పాన్నారు. కానీ తన భార్యను కట్టిన రామారావు పెద్ద కుమారుడి పేరును ఎఫ్ఐఆర్ నుండి తొలగించాలరన్నారు. ముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేయకపోవడంతోపాటు వారిని సమర్థిస్తూ మమ్మల్ని మూడు నెలలుగా స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారని వాపోయారు. తమకు డబ్బులు ఇప్పించడంతోపాటు ఈ కేసులో న్యాయం చేయాలని కోరారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి..

గుంటూరు నగరంలోకి ప్రవేశించే పొన్నూరు రోడ్డు, నందివెలుగు రోడ్డు, పలకలూరు, నగరంలోని డొంకరోడ్డు వంటి ప్రధానమైన రహదారులు పూర్తిగా దెబ్బతిన్నా ప్రభుత్వం మరమ్మతులు చేపట్టట్లేదని టిడిపి గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నసీర్ అహ్మద్ విమర్శించారు. ఈ మేరకు టిడిపి నాయకులతో కలిసి సోమవారం స్పందనలో అర్జీ అందచేశారు. అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదన్నారు. రోడ్లు గుంతలు పడి, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతవారం పొన్నూరు రోడ్డులో వైసిపి కార్పొరేటర్ కింద పడ్డాడన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వారం రోజుల్లో మరమ్మతులు చేపట్టాలని, లేదంటే ఆందోళన చేపడతామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిఎంసి స్పందనకు 38 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, రీఓపెన్ కాకుండా సమగ్రంగా పరిష్కరించాలని విభాగాధిపతులకు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పి.రోజా సూచించారు. కమిషనర్ చాంబర్‌లో నిర్వహించిన స్పందన సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గడువులోగా పరిష్కరించాలని చెప్పారు. ప్రజల నుండి 38 ఫిర్యాదులు అందగా వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 12, ఇంజినీరింగ్ విభాగం 10, ప్రజారోగ్య విభాగం 9, ఉపా సెల్ 1 ఫిర్యాదు అందాయని వివరించారు. కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, సిఎంఒహెచ్ డాక్టర్ విజయలక్ష్మి, ఎంహెచ్ఒ డాక్టర్ భానుప్రకాష్, ఏసీలు, ఆర్ఒలు, ఇఇలు ఎస్ఎస్‌లు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ స్పందనలో ఎనిమిది అర్జీలు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో 8 అర్జీలు దాఖలయ్యాయి. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అర్జీలు స్వీకరించారు. సర్వే సర్టిఫికెట్ కోసం ఒకటి, విఆర్ఒపై ఒక ఫిర్యాదు, సీనియర్ సిటిజన్ల సమస్య, ఆశా వర్కర్‌గా ఉద్యోగం కల్పించాలని, హాస్టల్ వసతి కల్పించాలని, భూ సంబంధిత సమస్యను పరిష్కరించాలని అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపుతామన్నారు.